www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
బుధవారం, డిసెంబర్ 18, 2024 | సంపుటి-1 సంచిక-7 పేజీలు - 4

సిరి ఎఫెక్ట్

## గ్రంథాలయాన్ని కొత్త భవనంలోకి మారుస్తాం

- పాఠకులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతాం
- జిల్లాలో నాలుగు మండలాల్లో లైబ్రేరీలు లేవు
- త్వరలోనే మంజూరు చేస్తాం
- గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి

అన్ని హంగులతో అందుబాటులోకి తెస్తాం



2



దశాబ్దం క్రితం మంజూరైన రోడ్డుకు ఇంకా మోక్షం కలగడం లేదు. దాని తరువాత చేపట్టిన ఎన్నో పనులు పూర్తి చేశారు.. కానీ ఈ రోడ్డును మాత్రం అసంపూర్తిగా వదిలేశారు. ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఈ పనులు ప్రారంభించి పదేళ్లు పూర్తి అయినా ఇంకా దిక్కూమొక్కు లేకుండా ఉంది. పెద్దశంకరంపేటతో పాటు నారాయణఖేడ్, రేగోడ్, కల్హేర్, కంగ్టి, మానూర్ మండలాల వారికి మెదక్ వెళ్లాలంటే ఇదే రోడ్డు దిక్కు. ఈ రోడ్డు విస్తరణ పనులు గత పదేళ్లుగా కొనసాగుతుండడంతో ప్రయాణీకులు చుట్టూ తిరిగి బొడ్మట్‌పల్లి మీదుగా కొందరు, చీకోడ్ మీదుగా మరి కొందరు.. దూరం ఎక్కువైనా మెదక్ వెళ్లేందుకు ఎంచుకుంటున్నారు. ప్రయాణికుల కష్టాలపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం..

- పెద్దశంకరంపేట, సిరి న్యూస్

# దశాబ్ద కాలంగా.. నత్తనడకే!

## అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

- జిల్లా కేంద్రం మెదక్ వెళ్లాలంటే ఇబ్బందే
- కంకర దారిలో ప్రయాణికుల కష్టాలు
- మూడు సార్లు మారిన కాంట్రాక్టర్లు
- ఇప్పటికీ మంజూరి కాని నిధులు

వివరాలు 2లో




## దివ్యాంగులకు సమాన హక్కులే ప్రభుత్వ లక్ష్యం

- లోపాని చేసుకుని కుంగిపోవద్దు
- అంగవైకల్యాన్ని జయించిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి
- ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి
- వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదు
- ఉద్యోగాల మంజూరిలో ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేస్తాం
- మీ సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం
- టిజిఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

వివరాలు 4లో

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



- పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలతో సర్వే జరగాలి
- మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయింపు
- స్థలం ఉన్న వారికి ప్రాధాన్యత
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

4

## లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

3

మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



## రూ. 40 లక్షల
# అల్ప్రాజలం పట్టివేత

**సిద్దిపేట, డిసెంబర్ 17 (సిరిన్యూస్):** సిద్దిపేట నుంచి కిష్టాపూర్‌కు తీసుకు వెళ్తున్న ప్రమాదకమైన అల్ప్రాజలం సిద్దిపేట ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్, డిటిఎఫ్ సీఐ శ్రీధర్ సిబ్బంది కలిసి ఈ నెల 13 న 2.50 కిలోల అల్ప్రాజలంను గడ్డమీది రాజు గౌడ్ వద్ద పట్టుకున్నారు. అల్ప్రాజోలం విలువ రూ. 25 లక్షలు ఉంటుందని ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట కాకతీయ కాలనీలో మరుపల్లి అర్జున్ ఇంట్లో ఈ నెల 16న రూ. 15 లక్షల విలువ చేసే 1.50 కిలోల అల్ప్రాజలం పట్టుకున్నట్లు తెలిపారు. అల్ప్రాజలం మహారాష్ట్ర నుంచి తెలంగాణలోని పలుప్రాంతాలకు అల్ప్రాజోలం వచ్చిందనే సమాచారంతో ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్‌లు, నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 4.20కిలోల అల్ప్రాజోలంను ఎస్ టి ఎఫ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రదీప్‌రావు, డీఎస్పీ తుల శ్రీనివాసరావులు నాలుగు రోజుల క్రితం పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి 20 కిలోల అల్ప్రాజోలం వచ్చిందనే సమాచారం మేరకు 8.20 కిలోల అల్ప్రాజోలం రూ.85 లక్షల విలువ అల్ప్రాజలంను పట్టుకున్నారు. మిగిలిన అల్ప్రాజలం కోసం ఎక్సైజ్ అధికారుల సోదాలు కొనసాగుతున్నారని తెలిపారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షకు మద్దతు

**బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**

సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 17(సిరిన్యూస్)ః సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సంఘీభావం తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి కౌన్సిలర్ కసిని వాసు, మందుల నాగరాజ్, పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, ద్వారక రవి పాల్గొనడం జరిగింది.

# పే స్కేల్ అమలు సాధనకై నిరవధిక సమ్మె

## 11వ రోజుకు చేరిన సమ్మె



**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 17(సిరిన్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షణ ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 11వ రోజుకు చేరింది. ప్రభుత్వం తరపున ఇప్పటివరకు గత 11 రోజులుగా నిరవధి కు సమ్మె చేస్తున్న మాకు ప్రభుత్వం ఇప్పటివరకు చర్చలకు పిలువకపోవడం చాలా బాధాకరమని, గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నామని ఉద్యోగులు వాపోయారు. మంగళవారం నాడు చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని చేపట్టామని, గత ప్రభుత్వంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అప్పటి ప్రభుత్వంపై విమర్శిస్తూ సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్య చాయ్ తాగేంత సమయంలో పరిష్కరించవచ్చని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నప్పటికీ సమస్య తీరడం లేదని విమర్శించారు. వెంటనే మా యొక్క డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని, రాష్ట్ర సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం సూచనల మేరకు ఆందోళన కొనసాగిస్తున్నామని హెచ్చరించారు.

# దశాబ్ద కాలంగా నత్తనడకే!

- అసంపూర్తి రోడ్డుతో అవస్థలు
- జిల్లా కేంద్రం మెదక్ వెళ్లాలంటే ఇబ్బందే
- కంకర దారిలో ప్రయాణీకుల కష్టాలు
- మూడు సార్లు మారిన కాంట్రాక్టర్లు
- ఇప్పటికీ మంజూరి కాని నిధులు

**పెద్దశంకరంపేట, సిరిన్యూస్ :** దశాబ్దం క్రితం మంజూరైన రోడ్డుకు ఇంకా మోక్షం కలగడం లేదు. మండల కేంద్రమైన పెద్దశంకరంపేట నుంచి పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగ్ వరకు మొత్తం 18 కిలో మీటర్ల దూరం ఉంటుంది. పెద్ద శంకరంపేట, టేక్మాల్ మండలాల పరిదిలోకి వచ్చే నార్సింగ్ మార్గంలో దాదాపు 10 కిలో మీటర్ల మేర రహదారి విస్తరణ కు నిధులు మంజూరీ చేశారు. నారాయణ ఖేడ్ ఉప ఎన్నిక సమయంలో ఈ రోడ్డు కు నిధులు మంజురి చేశారు. ఒక యేడాదిలోనే పూర్తి చేస్తామని చెప్పినా ఈ రోడ్డు ఇప్పటికీ అతి గతి లేకుండా ఉంది. కొత్త గా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో నైనా ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తారని ఆశతో చాలా మంది ఎదిరి చూశారు. అయితే ఇటీవల ఆందోలు నియోజకవర్గం లో కొన్ని రోడ్లకు నిధులు విడుదల చేశారు. ఈ జాబితా లో ఈ రోడ్డుఉంటుందని చాలా మంధి ఆశించారు. అయితే వారి ఆశలు గల్లంతే అయ్యాయి. మంత్రి దామోదర రాజనర్సింహా హయం లో నైనా ఈ రోడ్డు కు తుది రూపు వస్తుందని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించి రెండు వరుసల ప్రధాన రహదారిగా మార్పు చేయాలని అప్పట్లో నారాయణఖేడ్ ఉప ఎన్నిక సమయంలో మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చి ప్రత్యేక నిధులు కూడా విడుదల చేయించారు.



అయితే కాంట్రాక్టర్ ఇష్టా రీతిగా పనులు చేయడంతో రోడ్డు పనులు అసపూర్తిగా మిగిలిపో యాయి. ఇందులో బాగంగా పెద్ద శంకరంపేట పట్టణములో దాదాపు 400 మీటర్ల వరకు సిసి రోడ్డు కూడా వేశారు. మిగిలిన మండల సరి హద్దు గ్రామమైన మద్నెట్ పల్లి వరకు 6 కిలోమీటర్ల దూరం, టేక్మాల్ మండల పరిదిలోని బోడగట్టు నుంచి ఎల్లుపేట్ వరకు 4 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులకు రూ. 9 కోట్లు మంజురి చేశారు. అప్పట్లో మంత్రి హరీష్ రావు చొరవ తోనే నిధులు విడుదల చేశారు. టేక్మాల్ మండలంలోని కమ్మరికత్త, బోడగట్టు, యెల్పు గొండ, యెల్లూపేట్, తదితర గ్రామాల వారికి పెద్దశంకరంపేట రావాలంటే ఇదొక్కటే దారి. వారు ప్రతి రోజు నానా ఆగచాట్లు పడుతున్నారు.

**అసంపూర్తిగా కల్వర్టు పనులు...**

శివ్వాయపల్లి, మద్నెట్ పల్లి గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు కల్వర్ట్ పనులు కూడా పూర్తిగా చేయలేదు. రెండు వైపులా మట్టి రోడ్డు వేసినప్పటికీ కల్వర్ట్ కు లింక్ చేయడ లో విఫలం అయ్యారు. అయితే భారీ వర్షం పడితే ఈ రహదారిలో రవాణా స్తంబించే అవకాశం కూడా ఉంది. మంత్రి దామోదర రాజనర్సింహ హయంలోనైనా ఈ రోడ్డు కు తుదిరూపు వస్తుందని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**పట్టించుకునే వారే కరువయ్యారు : హన్మంత్ గారి రాంచందర్, తాజా మాజీ సర్పంచ్, కమ్మరికత్త**



మాకు అన్ని రకాల నిత్యవసరాల సరకుల కోసం రోజు పెద్ద శంకరంపేట కు వెళ్ళాల్సిందే. మాతో పాటు ఇక్కడి చుట్టుపక్కల దాదాపు 8 గ్రామాల వారు కూడా ఇదే రోడ్డు ను ఆశ్రయించాల్సిందే. కంకర కుప్పలతో బైక్ లు అదుపు తప్పి కిందపడిపోయిన సంఘటనలు ప్రతి రోజు జరిగినాయి. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఇంకా పనులు పూర్తి కాకపోవడం శోచనీయం.

# గ్రంథాలయాన్ని కొత్త భవనంలోకి మారుస్తాం

- అన్ని హంగులతో అందుబాటులోకి తెస్తాం
- పాఠకులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతాం
- జిల్లాలో నాలుగు మండలాల్లో గ్రంథాలయాలు లేవు
- త్వరలోనే మంజూరు చేస్తాం
- గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి



**సిరి ఎఫెక్ట్**

**కౌడిపల్లి, డిసెంబర్ 17(సిరిన్యూస్)** కౌడిపల్లి శాఖ గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుందని సిరి పత్రికలో వచ్చిన కథనానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి స్పందించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అతి త్వరలో గ్రంథాలయం సొంత భవనంలోకి మారుస్తామని హామీనిచ్చారు. కొత్త భవనంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం కొనసాగుతున్నందున ఆ శాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు. త్వరలో ఆ శాఖకు మరొక భవనం కేటాయించిన తర్వాత ఆ కార్యాలయంలో గ్రంథాలయం ఏర్పాటు అన్ని హంగులతో అందరికీ సౌకర్యవంతంగా ఉండేటట్లు చేస్తానని అన్నారు. అలాగే రేగోడ్ మండలానికి రూ.50 లక్షలు నూతన భవనానికి మంజూరు అయ్యాయని, రూ.25 లక్షల నిధులు ఇప్పటికే విడుదల అయ్యాయని త్వరలో భూమి పూజ చేస్తామని అన్నారు. అలాగే నర్సాపూర్‌లో ఇదివరకు గ్రంథాలయంలో అరకొర వసతులతో కొనసాగుతుందని, తాను సందర్శించిన తర్వాత కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఇప్పటివరకు 14 గ్రంథాలయాలు సందర్శించడం జరిగిందని మరో నాలుగు మండలాలలో గ్రంథాలయాలు లేవని త్వరలో వాటికి మంజూరు చేస్తారని అన్నారు. ముందుగా చిలిపిచేడ్ మండలానికి గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తున్ననన్నారు. తానున్న హయాంలో అన్ని గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలతో పాఠకులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధిత మంత్రులతో చర్చించి మరిన్ని నిధులు జిల్లాకు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.



## రావి ఆకుపై తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ చిత్రం

**నారాయణఖేడ్, డిసెంబర్ 17 (సిరిన్యూస్)** ప్రఖ్యాత తబల విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ చిత్రపటాన్ని రావి ఆకుపై నారాయణఖేడ్ పట్టణానికి చెందిన లీఫ్ ఆర్టిస్టు శివకుమార్ చిత్రీకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.

# కుల సంఘం పేరుతో రాజకీయ పదవులు

**మాజీ కార్పోరేటర్ అంజయ్య ఆరోపణ**

**రామచంద్రాపురం, డిసెంబర్ 17(సిరిన్యూస్)** కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎగ్గె మల్లేశంను, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బూరుగడ్డ నగేశ్‌లను ఎవరు ఎన్నుకున్నారని రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, కురుమ సంఘం మాజీ మండలాధ్యక్షుడు కరికె సత్యనారాయణ ప్రశ్నించారు. మంగళవారం ఆర్సీపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుల సంఘం పేరు చెప్పుకొని రాజకీయంగా పదవులు పొందిన నాయకులు కులస్తుల సంక్షేమాన్ని గాలికి వదిలేయడం సిగ్గుచేటని, వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. వారికి వారే అధ్యక్షులుగా ప్రకటించుకొని కురుమ జాతిని భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. వారు వచ్చినప్పటి నుండి కురుమల సంక్షేమం కోసం ఒక్క కార్యక్రమం చేపట్టలేదన్నారు. తమ హయాంలో అప్పటి ప్రభుత్వ సహకారంతో కోకాపేటలో కుల భవన



నిర్మాణానికి స్థలాన్ని కేటాయించుకోవడంతో పాటు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేయించామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఎగ్గె మల్లేశం, బూరుగడ్డ నగేశ్ భార్యకు కార్పొరేట్ పదవులు కురుమ కులస్తుల దీవెనలతోనే వచ్చాయని కానీ పదవులు వచ్చాక సంఘాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. అందరి ఆగ్రహానికి గురి కాకమందే తమ పదవులకు వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొంట నర్సింహా, ఊరెల్ల రాజు, కృష్ణకాంత్, వెంకటేశ్, ఆంజనేయులు, ఐలేశ్, క్రిష్ణ పాల్గొన్నారు.



# సర్వమతాల సారాంశం ఒక్కటే

**పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**

**పటాన్‌చెరు, డిసెంబర్ 17(సిరిన్యూస్)** ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ పరమత సహనం అలవర్చుకోవాలని పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. రానున్న క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని 33 చర్చిలకు సంబంధించిన పాస్టర్లకు సొంత నిధులతో వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ప్రతి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్లకు వస్త్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలో దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నానని తెలిపారు. అనంతరం ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చిల పాస్టర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో బీఆర్ఎస్ నేతల నిరసన

**వెల్దుర్తి, డిసెంబర్ 17(సిరిన్యూస్)** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా మంగళవారం వెల్దుర్తిలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెన్నవరం మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, గన్నవరం శ్రీనివాస్ రెడ్డి, బాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్ చందర్ పాల్గొన్నారు.





# అట్టహాసంగా అభయాంజనేయ స్వామి ఉత్సవాలు

**ప్రథమ వార్షికోత్సవంలో సీతారాముల కళ్యాణోత్సవం**

**రామాయంపేట, డిసెంబర్ 17(సిరిన్యూస్)** రామాయంపేట పట్టణంలో గత సంవత్సరం నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ఉత్సవాలు హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. అంకురార్పణ కార్యక్రమం అనంతరం మంగళవారం శ్రీ సీతారామస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వాహకులు వేద పండితులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం నుండి స్వామివారి కల్యాణానికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పల్లకి ఊరేగింపు ఆలయం నుండి పట్టణ పుర వీధులలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు స్వామివారికి ఘనంగా పూజ నిర్వహించారు. మూడు రోజుల ప్రథమ వార్షిక కార్యక్రమం బుధవారంతో ముగుస్తుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని హనుమాన్ సేవాసమితి గురుస్వామి బక్కన్న గారి లాలాగౌడ్ స్వామి కోరారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల నిర్బంధం

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 17(సిరిన్యూస్)** గ్రామ పంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేసి పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ తెలిపారు. అనంతరం పుల్కల్ పోలీస్ స్టేషన్ నుండి సొంత పూచికతపై విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ ప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి శివ శంకర్, జిల్లా నాయకులు పెల్లి శ్రీకాంత్, మండల కార్యదర్శి విజయ, గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, పెంటయ్య, ప్రకాశ్, శోభాలక్ష్మి పాల్గొన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు పర్చకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేయడానికి సిద్ధమని ఆయన తెలిపారు.





కొల్చారంలో వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గజ్వేల్‌లో నిరసనలో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి



సంగారెడ్డిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



నారాయణఖేడ్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు




సిద్దిపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

# లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

**మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి**

**మెదక్, సిరి న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెదక్ మాజీ, ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ఎమ్మెల్సీ శెరి సుభాష్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బట్టి జగపతి, కృష్ణ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.



మెదక్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# దివ్యాంగులకు సమాన హక్కులే ప్రభుత్వ లక్ష్యం

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి
- టిజిఐఐడిసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 17(సిరిన్యూస్)** వికలాంగులకు మిగిలిన వారితో సమానంగా అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగులు తమకున్న అంగవైకల్యంతో కుంగిపోవద్దన్నారు. ఎంతోమంది వికలాంగులు తమ అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2014లో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన ఇరాసింఘాల్ ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తన బ్యాచ్ కు చెందిన అజయ్ ఆరోరా వంద శాతం అంధత్వంతో పంజాబ్ కేడర్ లో ఐఏఎస్ సాధించినట్లు కలెక్టర్ తెలిపారు.



అతను ప్రస్తుతం పంజాబ్లో క్యాడర్ ఐఏఎస్ గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంతోమంది ఫారిన్ సర్వీస్ లో కూడా తమ బ్యాచ్ లో వికలాంగులు ఎంపికైనట్లు తెలిపారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని వికలాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు వికలాంగులు సదరం క్యాంపులో ఇచ్చిన ధ్రువపత్రాన్ని నమోదు చేయించుకోవాలని అలాంటి వారికి ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. టీజీఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వికలాంగత్వం అనేది మనసుకే గాని శరీరానికి కాదన్నారు. వికలాంగులు దేవుడు ఇచ్చిన అంగవైకల్యానికి చూసి బాధపడొద్దని ,అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది వివిధ రంగాలలో నైపుణ్యం సాధించి వికలాంగులు ముందుకెళ్లాలని ఆమెసూచించారు. ఉద్యోగాల మంజూరిలో వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగులు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జ్ రమేష్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లోకి వికలాంగులు సులువుగా వచ్చి వెళ్లడానికి వీలుగా రాంపులు ఏర్పాటు చేయాలని, వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, పిడి డిఆర్డిఓ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు జుబేరా బేగం, ఎం విజయలక్ష్మి,, ఇస్మాయిల్, విఠల్, శ్రీనివాస్, రవికుమార్, రాంశెట్టి పాల్గొన్నారు.



## వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 17(సిరి న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలని సీడీపీఓ పద్మలత అన్నారు. మంగళవారం స్థానిక ఎల్లమ్మ ఆలయంలో పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల అంగన్వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లా డారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో లోపాలు లేకుండా పనిచేయాలని సూచిం చారు. ఎన్ ఎచ్ ఎస్, పోషణ ట్రాకర్, టీహె చ్ యాప్లలో పిల్లల వివరాలు, వారి తల్లిదండ్రుల వివరాలను, ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## పనులు పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు

**అసంపూర్తి పనులకు శిలాఫలకాల ఏర్పాటు తగదు**
**బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు**

**పటాన్చెరు, డిసెంబర్ 17 (సిరిన్యూస్)** అభివృద్ధి పనులు పూర్తికాకుండానే హడావుడిగా శిలాఫలకాలు సిద్ధం చేసి ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ బొల్లారం మున్సిపల్ నాయకులు విమర్శించారు. మంగళవారం బొల్లారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు మాట్లాడారు. కాలుష్య జలాలతో సతమతమవుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ పనులు పూర్తి చేయకుండానే శిలాఫలకాలపై తమ పేర్లు ఉండాలన్న లక్ష్యంతో హడావుడిగా ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయడం సరికాదన్నారు. ఇప్పటికీ బీసీ కాలనీ, ఐడిఏ బస్తి, లక్ష్మీ నగర్, జ్యోతి నగర్, తదితర కాలనీలలో పైపులైన్ల పనులు పూర్తి కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుజాత ,గోపాలమ్మ , కోప్షన్ మెంబర్ మునీర్ , లక్ష్మా రెడ్డి, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రమణయ్య, రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం, డిసెంబర్ 17(సిరిన్యూస్)** కొల్చారం మండలం పోతన్ శెట్టిపల్లి గ్రామంలో ఎంపీడీవోతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు చేపట్టిన సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూనుకుందన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. స్థలం కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే ప్రక్రియలో



ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అభివృద్ధి అధికారి కృష్ణవేణి సంబంధిత సర్వేయర్లు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

**జోగిపేట, డిసెంబర్ 17(సిరి న్యూస్)** :జోగిపేట పట్టణములో మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆభరణాలను భక్తులు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఉదయం పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మందిరము నుండి అందముగా ముస్తాబు చేసిన అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవ, స్వామివారి ఆభరణాలను ఎత్తుకొని భక్తి పారవశ్యంతో నాట్యాలు చేస్తూ ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన డిజె భక్తి పాటలతో అయ్యప్ప నామస్మరణతో పట్టణంలోని మధ్యరంగం, గౌని చౌరస్తా, పోచమ్మ మందిరం, బసవేశ్వర్ విగ్రహం మీదుగా హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం చేరుకుంది. అక్కడ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ కొరబోయిన్ నాగరాజ్ (నాని)దంపతులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమం (భిక్ష ) లో పెద్దయెత్తున అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురుస్వాములు పులుగు గోపాల్ రావు స్వామి, సంతోష్ స్వామి, రాజశేఖర్ స్వామి, మహేష్ స్వామి, జగదీష్ స్వామి, శ్రీనివాస్ స్వామి, అనీల్ స్వామి, భరత్ స్వాములతో పాటు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



యువసేన ఆధ్వర్యంలో సంబరాలు

**పబ్బ మహేశ్‌గుప్తా వివాహ దినోత్సవం సందర్భంగా..**

# భగలాముఖి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**శివంపేట్, డిసెంబర్ 17(సిరి న్యూస్)** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా స్వాతి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ భగలాముఖి అమ్మవారి దయ వల్ల ఆ పుణ్య దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రల శ్రీనివాస్ గౌడ్, రాజిపేట పద్మ వెంకటేశ్వర్, లక్ష్మీ నరసయ్య, రమణ గౌడ్, వంజరి కొండల్, త్రినేష్ గౌడ్, ముదగల రాజు, ఖదీర్, పోచ గౌడ్, పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.